నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

పీజేఆర్‌నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్ కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మహిళలకు ఉచిత బస్, ఉచిత కరెంటు, గ్యాస్, సన్నబియ్యం వంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు అందించామన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో రవి, అగ్రవాసు, గోపాల్, రవీందర్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి నర్సింగ్‌రావు కాంస్య విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, కుటుంబ సభ్యులు

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలోని పల్నాటి బ్రహ్మనాయుడు బ్లాక్ బి భోజనశాలలో ఆల్ ఇండియా వెలమాస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపారావు ఆధ్వర్యంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వడ్డేపల్లి నర్సింగ్‌రావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పలువురు సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి నర్సింగ్‌రావు సేవలను కొనియాడారు. వెలమ కుల అభ్యున్నతికి, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి, ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త కురుమయ్య, కొండల్‌రావు, వడ్డేపల్లి రాజేశ్వరావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ కురుమయ్య, నవీన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 19 నుంచి 22 వరకు గాజులరామారంలో జరిగే మహాసభలను విజయతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యుడు జి.కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మహాసభలకు సంబంధించిన గోడపత్రికను కూకట్‌పల్లి సమితి ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మనోచారి, కృష్ణ, నారాయణ, నరసింహ, ఉమాదేవి, ఆములు, సరోజ తదితరులు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డుల ప్రదానం



దళితరత్న అవార్డులు అందుకున్న శ్రవణ్‌కుమార్, నర్సింహ

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంకు హైదర్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ ఎర్పుల శ్రవణ్‌కుమార్, ఐసిఐసిఐ బ్యాంకు హౌసింగ్ ఫైనాన్స్ ఇన్‌చార్జి బేగరి నర్సింహకు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాల కమిటీ దళితరత్న అవార్డులు ప్రదానం చేశారు. ఆదివారం హైదర్‌నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజుమాదిగ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగం చేస్తూ తాము పడ్డ కష్టాలు తోటి దళితులు పడకూడదని తమవంతు సహాయం చేస్తున్న శ్రవణ్‌కుమార్, నర్సింహ ఆదర్శవంతులని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, బోగరాజు, శ్రీనివాస్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్యకారులకు సన్మానం



చిన్నారులను సన్మానిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కేరళలో నిర్వహించిన అఖిల భారత కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీమానస స్కూల్ ఆఫ్ డ్యాన్స్ గురువు ప్రణవితో పాటు బృందం బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి అయ్యప్పస్వామి దేవస్థానం ప్రాంగణంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆలయ ఇన్‌చార్జి సుదర్శన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను అభినందించారు.

సమస్యలున్నాయా?.. మాకు చెప్పండి

- ఆపద వస్తే మా వద్దకు రండి
- కూకట్‌పల్లి పీఎస్ ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు

ఇంటర్వ్యూ



కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో (స్టేషన్ హౌజ్ ఆఫీసర్)గా బాధ్యతలు చేపట్టిన కేవీ సుబ్బారావు ఆదివారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న: పీఎస్ పరిధిలో డ్రగ్స్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డ్రగ్స్ క్రయ, విక్రయాలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం. ప్రజల భాగస్వామ్యంతో మత్తుపదార్థాలపై ఉక్కుపాదం మోపుతాం. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతాం.

ప్రశ్న: భార్యాభర్తల సమస్యలను పోలీసులకు నేరుగా చెప్పుకునేది ఎలా?

సమస్య ఏదైనా సరే పోలీసులకు తెలియజేయడం వల్ల అది పెద్దది కాకుండా ఉంటుంది. స్టేషన్‌కు వెళ్తే ఏమవుతుందోనని ఆలోచిస్తూ మానసికంగా బాధపడుతూ అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నవారవుతారు. మహిళలకు ఉమెన్ వింగ్, పురుషులకు సంబంధిత సెక్టార్ ఎస్సై చేత కౌన్సెలింగ్ ఇస్తాం. సమస్య పునరావృతం కాకుండా ఆదిలోనే అడ్డుకట్ట వేస్తాం.

ప్రశ్న: ఆన్‌లైన్ మోసాలపై మిమ్మల్ని సంప్రదించడం ఎలా?

అనధికార వెబ్‌సైట్లు, లింక్‌లు ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు ఇతరులకు చెప్పవద్దని క్యాంపెయిన్‌లు నిర్వహిస్తూనే ఉన్నాం. ఆన్‌లైన్‌లో రూ.1.5లక్షల వరకు పోగొట్టుకున్నట్లయితే పీఎస్‌లో సంప్రదించాలి. అంతకంటే ఎక్కువ మొత్తంలో అయితే సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో సైబర్‌క్రైం వింగ్‌ను సంప్రదించాలి. బాధితులకు సహాయం చేయడానికి పీఎస్‌లో ఒక కానిస్టేబుల్ ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. అంతకంటే ముందుగానే బ్యాంకులు, క్రెడిట్/డెబిట్ కార్డుల టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్‌చేసి బ్లాక్ చేయించుకోవాలి.

ప్రశ్న: ప్రజలకు మీరిచ్చే సూచనలు ఏంటి?

ప్రజల కోసం పోలీస్ స్టేషన్ 24/7 తెరిచే ఉంటుంది. గొడవలు, ప్రమాదాలు, ఇతర ఆపద సమయంలో నేరుగా డయల్ 100కు లేదా పోలీస్ స్టేషన్ నంబర్ 8712663149, పెట్రోలింగ్ కూకట్‌పల్లి- 8333993410, పెట్రోలింగ్ మూసాపేట్- 8333993411లకు కాల్ చేసి సమాచారం ఇవ్వవచ్చు. ఎస్‌హెచ్‌వోను నేరుగా పీఎస్‌లో కలవచ్చు లేదా 9490617123లో సంప్రదించవచ్చు.

ఘనంగా బోనాల వేడుకలు



బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు

చందానగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో బోనాల వేడుకలకు ప్రత్యేకత ఉందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గంగారం గ్రామ పోచమ్మ దేవాలయంలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతంగౌడ్, గంగారం గ్రామ వాసులు పాల్గొన్నారు.

గోపన్‌పల్లిలో..

గచ్చిబౌలి, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకుని చిత్తారమ్మ బోనాలు ఆదివారం నిర్వహించారు. గ్రామస్తులు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

లింగంపల్లి నల్లపోచమ్మ ఆలయంలో..

లింగంపల్లి నల్లపోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోచమ్మ, మహంకాళి అమ్మవార్లకు గ్రామస్తులు మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జైపాల్, కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, పిల్లల రక్షణపై స్పెషల్ ఫోకస్

- షీ టీమ్స్ ఆధ్వర్యంలో 96 డెకాయి ఆపరేషన్స్
- పాఠశాలల్లో సురక్షా కవచ్ కార్యక్రమం
- వివరాలు వెల్లడించిన డీసీపీ సృజన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మహిళలు, పిల్లల రక్షణ కోసం సైబరాబాద్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని డీసీపీ సృజన కరణం పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఇంటా,బయట పిల్లలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సైబరాబాద్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేకంగా పని చేస్తోందన్నారు. గత నెల 28 నుంచి ఆగస్టు 2 వరకు షీ టీమ్స్ 96 డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి 47 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు 22 ఫిర్యాదులు వచ్చాయని, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌లో 24 కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించి భార్యాభర్తల గొడవలకు పరిష్కారం చూపామన్నారు.

విద్యార్థుల భద్రతకు సురక్షా కవచ్

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చిల్డ్రన్ అండ్ యూత్ సేఫ్టీ ఫోరం ఆధ్వర్యంలో సురక్షా కవచ్ కార్యక్రమం నిర్వహించామని డీసీపీ తెలిపారు. పాఠశాల విద్యార్థుల భద్రత నేపథ్యంలో సైబరాబాద్ పరిధిలో తొలిసారి ఈ కారక్రమాన్ని చేపట్టి పలు అంశాలపై అవగాహన కల్పించామన్నారు. ముఖ్యంగా శారీరక భద్రత, సైబర్ భద్రత, మాసిక ఒత్తిడి, రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సేఫ్టీ అంశాలపై నిపుణులు విద్యార్థులకు సూచనలు చేసినట్లు తెలిపారు. స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు.

'నాట్స్' అధ్యక్షుడు మందడి శ్రీహరికి సత్కారం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) అధ్యక్షుడిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మందడి శ్రీహరిని ఆదివారం కేపీహెచ్‌బీలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్వదేశీ పర్యటనకు వచ్చిన శ్రీహరిని కార్పొరేటర్‌తో పాటు కట్టమూరు గ్రామస్తులు, కేఎస్ఎస్ కార్యవర్గం సత్కరించింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా కట్టమూరు గ్రామానికి చెందిన శ్రీహరి ఉన్నత విద్యను అభ్యసించి అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడ్డారని, అక్కడి తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న అతడిని నాట్స్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. మందడి శ్రీహరి మాట్లాడుతూ, అమెరికాలో నెలకొన్న పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉద్యోగులకు అండగా ఉంటామని, విజిట్ కోసం వచ్చే వారి ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నామని తెలిపారు. తెలుగు భాష భావి తరాలకు తెలియజేసేందుకు నాట్స్ ఆధ్వర్యంలో అమెరికా తెలుగు సంబరాలు, క్రీడా సంబరాలు, బాలల సంబరాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు ప్రజలకు అమెరికాలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నాట్స్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో గ్రామాల దత్తత, స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, సురక్షిత తాగునీటి పథకాలను అమలు చేస్తున్నామని శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఎస్ అధ్యక్షుడు గణేశుని అజయ్‌కుమార్, మందడి వరప్రసాద్‌రావు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మందడి శ్రీహరిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

ఉప్పల్‌లోని ఓ ఇంట్లో డ్రగ్స్

(5వ పేజీ తరువాయి)

భరత్, రిషబ్‌షెట్టిలు నగరంలోని కస్టమర్స్‌కు రహస్యంగా విక్రయించి సొమ్ము చేసుకునేవారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సుభాష్ చంద్ర, సిబ్బంది అఖిల్, వెంకటేశ్వర్లు సహా.. తన టీమ్‌తో కలిసి ఉప్పల్ పరిధిలో ఓ ఇంటిపై దాడి చేశారు. అక్కడ ఎండీఎంఏ డ్రగ్, గంజాయి కలిగి ఉన్న భరత్, రిషబ్‌షెట్టిలను అరెస్టు చేశారు. వారి నుంచి 13.65 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, 513 గ్రాముల గంజాయి స్వాధీనం చేసున్నారు. నిందితులతో పాటు.. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

స్వచ్ఛ ఆటో రిక్షాల పనితీరుపై సర్వే షురూ

- రోడామిస్త్రీనగర్‌లో నిర్వహణ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : గాజులరామా రం సర్కిల్‌లో స్వచ్ఛ ఆటో రిక్షాల పని తీరుపై సర్వే ప్రారం భమైంది. ఈ సర్కిల్‌లో గాజు లరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్లు ఉన్నాయి. మొత్తం 55 వేలకు పైగా నివాసాలు ఉండగా, సుమారు 2.75 లక్షలకు పైగా జనాభా ఉంది. ఆటో రిక్షాల ద్వారా ప్రతి ఇంటి నుంచి రోజు వారీగా తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారు. ఇటీవల చెత్త సేకరణ సరిగా జరగడం లేదనే అనుమానంతో ఉన్నతాధికా రుల సూచన మేరకు స్వచ్ఛ ఆటో రిక్షాల పని తీరుపై సిబ్బం దితో సర్వే చేయిస్తున్నారు. ఆదివారం చింతల్ డివిజన్ పరిధి లోని రోడామిస్త్రీనగర్‌లో ఎస్ఎఫ్ఏ జీవన్ ఆధ్వర్యంలో ఇద్దరు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేయగా, కొందరు రోజు విడిచి రోజు వస్తున్నారని, మరికొందరు వారానికి ఒకసారి వస్తున్నారని చెప్పారు. చెత్త సేకరణ సరిగా చేయడం లేదని స్పష్టమైతే సంబంధిత ఆటో రిక్షాల నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.



క్యాంటీన్ కోసం నిర్మిస్తున్న ప్లాట్‌ఫామ్ వద్ద పోలీసులు, మదన్‌గౌడ్

జీడిమెట్ల పారిశ్రామికవాడలో త్వరలో రూ.5కు మధ్యాహ్న భోజనం

- క్యాంటీన్ వద్దంటూ వాగ్వాదానికి దిగిన ఓ పరిశ్రమ యజమాని

షాపూర్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలో విధులు నిర్వహించే కార్మికులు, పేదలకు ఐదు రూపాయలకు భోజనం అందుబాటులో ఉండేలా శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ, పోలీసు, అన్ని శాఖల నుంచి అనుమతులు తీసుకొన్నట్లు ఆయన తెలిపారు. షాపూర్‌నగర్ రాజీవ్ గాంధీపార్కు ఎదురుగా గతంలో ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ నడిచింది. సుమారు వెయ్యి మంది ఇక్కడ మధ్యాహ్న భోజనం చేసేవారు. అదే స్థానంలో కార్మికులు, పేదల కోసం ఇందిరమ్మ క్యాంటీన్ పేరుతో ఐదు రూపాయలకు భోజనం అందించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా, ఓ పరిశ్రమ యజమానిఇక్కడ క్యాంటీన్ పెట్టడానికి వీలు లేదని అడ్డుకోవడంతో కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. మదన్‌గౌడ్, జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులు క్యాంటీన్ ఏర్పాటుకు అన్ని అనుమతులు ఉన్నాయని, గతంలో ఇదే ప్రాంతంలో మధ్యాహ్న భోజనం క్యాంటీన్ ఉండేదని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. త్వరలోనే కార్మికులు, పేదవారికి రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తామని మదన్‌గౌడ్ తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 39, వంకాయ 23, బెండకాయ 50, పచ్చి మిర్చి 55, బజ్జి మిర్చి 55, కాకరకాయ 35, బీరకాయ 45, క్యాబేజీ 15, బీన్స్ 85, క్యారెట్ 45, గోబి పువ్వు 20, దొండకాయ 43, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 21, క్యాప్సికం 45, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 15, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించిందని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 120 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని.. డెంటల్, ఈఎన్‌టీ, జనరల్ ఫిజీషియన్‌లతో కూడిన 20 మంది వైద్యుల బృందం పాల్గొన్నదని కృష్ణారావు పేర్కొన్నారు.

ఇద్దరు గంజాయి వినియోగదారుల అరెస్ట్

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): గంజాయి వినియోగించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ హైదర్‌నగర్‌లోని మెట్రో పిల్లర్ 659 సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి తాగుతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి 700 గ్రాముల ఎండుగంజాయి స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించగా మహారాష్ట్రలో వైజ్ఞనాథ్ వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి.గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.రమేష్	9909732030
హైదర్‌నగర్, సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శరవాణి, ఏఈ	7337557252

మూసాపేట్ సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు.రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్, పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

జలమండలి అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జలమండలి ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ అధికారుల సమాచారం. తాగునీటి సరఫరాతో పాటు భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఏమి ఉన్నా అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి పరిష్కారం కోరవచ్చు. సంబంధిత సెక్షన్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్‌లు స్పందించకుంటే జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్-8790729993ను కూడా సంప్రదించవచ్చు.

కూకట్‌పల్లి సబ్ డివిజన్-1	
కూకట్‌పల్లి సెక్షన్ మేనేజర్ డి.సతీష్ కుమార్	7995660980
భాగ్యనగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.ప్రియాంక	9154866653
వివేకానందనగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.ప్రియాంక	9154866653
ఎల్లమ్మబండ సెక్షన్ మేనేజర్ కె.జాన్సీ	9154866654
డిప్యూటీ జనరల్ మేనేజర్ టి.నాగప్రియ	9989996001
భరత్‌నగర్ సబ్ డివిజన్-2	
మూసాపేట్ సెక్షన్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్	9154866652
భరత్‌నగర్ సెక్షన్ మేనేజర్ సయ్యద్ అబ్దుల్ జాకీ	9989999220
మోతీనగర్ సెక్షన్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్	9154866652
గాయత్రీనగర్ సెక్షన్ మేనేజర్ పి.అస్విత్ కుమార్	8790011922
డిప్యూటీ జనరల్ మేనేజర్ శివకుమార్	9989995270
కేపీహెచ్‌బీ సబ్ డివిజన్-3	
బాలానగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.అనిల్ కుమార్	9154866650
కేపీహెచ్‌బీ సెక్షన్ మేనేజర్ పి.శ్రీకాంత్‌రెడ్డి	9154297408
బాలాజీనగర్ సెక్షన్ మేనేజర్ ఎం.వైష్ణవి	9154866651
హస్మత్‌పేట్ సెక్షన్ మేనేజర్ టి.తేజశ్వి	9154297401
డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎండీ శంషేర్	9989992496

హార్స్ రేస్ బెట్టింగ్‌కు వాట్సాప్ గ్రూప్

(5వ పేజీ తరువాయి)

పోవడం, కుటుంబ కారణాలతో నగరానికి వచ్చాడు. మలక్‌పేటకు చెందిన రాజేష్‌కుమార్, విజయవాడకు చెందిన వెంకట్ చౌదరిలతో కలిసి హార్స్ రేస్ బెట్టింగ్‌లు నిర్వహించేవాడు. తర్వాత కాలంలో పంటర్లను ఆకర్షించి, సొంతంగా బెట్టింగ్ నిర్వహించాడు. అంతేకాక 'షైన్‌వెల్ ఎంటర్‌ప్రైజెస్' పేరుతో వాట్సాప్ గ్రూప్ రూపొందించి, అందులో బెట్టింగ్‌లు స్వీకరించేవాడు. ఈ గ్రూపులో దేశ వ్యాప్తంగా 105 మంది పంటర్లు సభ్యులుగా ఉండగా, అందులో నగరానికి చెందిన వారు 20 మంది వరకు ఉన్నారు. వాట్సాప్ ద్వారా బెట్టింగ్‌లు తీసుకొని, ఆన్‌లైన్‌లో లావాదేవీలు నిర్వహించేవాడు. ఈ దందాపై పక్కా సమాచారమందుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటీ, జవహర్‌నగర్ పోలీసులు కలిసి దాడి చేశారు. బుకీ నాగేష్‌తోపాటు, పంటర్లు మణికొండకు చెందిన బొర్రా వెంకట్ చౌదరి, కృష్ణానగర్‌కు చెందిన చల్లా రమేష్‌బాబు, సఫిల్‌గూడకు చెందిన సునీల్‌ను అరెస్ట్ చేశారు. నగేష్ బ్యాంకు ఖాతా నుంచి రూ.8.34 లక్షల మేర లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. బ్యాంకు ఖాతాలో ఉన్న 2.47 లక్షలను సీజ్ చేశారు. తదుపరి విచారణ కోసం నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న సొత్తును జవహర్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

నేడు ప్రజావాణి

చందానగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి చక్కటి వేదికని, ప్రజలు ఉపయోగించుకొని లబ్ధిపొందాలని చందానగర్ మున్సిపల్ సర్కిల్-21 ఉపకమిషనర్ శశిరేఖ అన్నారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని, ప్రజలు సమస్యలను తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

పీజేఆర్‌నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ దొడ్ల

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్ కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మహిళలకు ఉచిత బస్, ఉచిత కరెంటు, గ్యాస్, సన్నబియ్యం వంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు అందించామన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో రవి, అగ్రవాసు, గోపాల్, రవీందర్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.


వేమన వీకర్ సెక్షన్ రోడ్డులో ఉన్న చెత్త

రోడ్డుపైనే చెత్త.. దుర్వాసనతో ఇబ్బందులు

చందానగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ వేమన వీకర్ సెక్షన్‌కాలనీ ప్రభుత్వ పాఠశాల వెనుక గల రోడ్డుపై ఇష్టం వచ్చినట్లుగా కాలనీవాసులు చెత్త వేస్తున్నారు. దీంతో పరిసరాలు దుర్గంధంగా మారి దుర్వాసన వస్తుంది. విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై చెత్తాచెదారం వేసే వారిని గుర్తించి శానిటేషన్ అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న కార్మికులు

గుంతల రోడ్డుకు మరమ్మతులు

భెల్‌కాలనీ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్-విద్యుత్‌నగర్ ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలకు ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. విద్యుత్‌నగర్ కాలనీకి వెళ్లేందుకు ఇదొక్కటే ప్రధాన రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. నూతన రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేసుకునేందుకు విద్యుత్‌నగర్ సొసైటీ సిద్ధంగా ఉన్నప్పటికీ రహదారి ప్రాంతం బీహెచ్‌ఈఎల్ భూభాగంలో ఉండటంతో యాజమాన్యం అంగీకరించడం లేదు. దీంతో యాజమాన్యం నిర్మాణ పనులు చేపట్టక, సొసైటీని చేయనీయకపోవడంతో దీని ప్రభావం కాలనీవాసులపై తీవ్రంగా పడుతోంది. ప్రధాన రహదారులపై భారీగా గుంతలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా టౌన్‌షిప్ ఎస్టేట్ అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి. టౌన్‌షిప్‌లోని వివిధ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఈ రహదారిపై నుంచే వెళ్లాల్సి వస్తుంది. దీంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఎట్టకేటలకు విద్యుత్‌నగర్ సొసైటీ అధ్యక్షుడు అజీం, ఉపాధ్యక్షుడు జీజేయంచారి, కార్యదర్శి వి.రెడ్డి ఈశ్వర్, కోశాధికారి యూసఫ్, డైరెక్టర్లు సోసఫ్‌రెడ్డి, ఆర్ఆర్‌సీ.రెడ్డి అధికారులతో చర్చించి మరమ్మతులు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు.


మొక్క నాటుతున్న రవికుమార్‌యాదవ్

నడిగడ్డతండాలో మహాసంపర్క్ అభియాన్

మియాపూర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ నడిగడ్డతండాలో బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ నాయకులు రవికుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ప్రధాని నరేంద్రమోదీ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రవికుమార్‌యాదవ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.



చిన్నారులను సన్మానించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూచిపూడి నృత్యకారులకు సన్మానం

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కేరళలో నిర్వహించిన అఖిల భారత కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీమానస స్కూల్ ఆఫ్ డ్యాన్స్ గురువు ప్రణవితో పాటు బృందం బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి అయ్యప్పస్వామి దేవస్థానం ప్రాంగణంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆలయ ఇన్‌చార్జి సుదర్శన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను అభినందించారు.

ముందుకు సాగని నాలా పనులు

- నత్తనడకన సాగుతున్న భెల్ చౌరస్తా నుంచి నల్లగండ్ల పెద్దచెరువు వరకు చేపట్టిన పనులు
- వివాదాలతో కొన్నిచోట్ల ఆగిపోయిన వైనం
- మిగతా ప్రాంతాల్లోనూ అనుమానాస్పద తీరుగా పనులు
- కాలువలో పూడుకుపోతున్న మట్టి
- పట్టించుకోని అధికారులు


నాలా మధ్యలో వదిలేసిన మట్టిదిబ్బలు


కల్వర్టుల వద్ద పేరుకుపోయిన చెత్త

గచ్చిబౌలి, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని భెల్ చౌరస్తా నుంచి నల్లగండ్ల పెద్దచెరువు వరకు గల నాలా విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. ప్రాజెక్టు అధికారులు పనులకు అడ్డు వస్తుందని ఓ భవనం ప్రహరీ కూల్చడంతో వివాదం తారాస్థాయికి చేరుకుంది. భవనం కోర్టు నుంచి స్టే తీసుకురావడంతో తాత్కాలికంగా పనులు నిలిపేశారు. అయితే నాలా కిందిభాగంలో పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక రకంగా నాలా కబ్జాదారులకు అనుకూలంగానే పనులు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చిన ఆస్తులను చాలా వరకు కూల్చకుండా కొన్నింటినే కూల్చడంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

మట్టిని తరలించడంలో అలసత్వం..

నాలా పనుల్లో భాగంగా ఇరువైపులా కాంక్రీట్ గోడ నిర్మాణం చేస్తున్నారు. అందుకోసం ఇరువైపులా తవ్వకాలు చేసిన మట్టిని తరలించకపోవడంతో వర్షం పడినప్పుడు ఆ మట్టి నాలాలోనే పడిపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతుంది. భారీ వర్షాలు పడితే నాలాకు ఇరువైపులా ఉన్న ఇళ్లల్లోకి వరద నీరు వెళ్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మట్టిని తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

తవ్విన మట్టిని తరలించాలి

నాలా పనుల కోసం తవ్విన మట్టిని వెంటనే తరలించాలి. వర్షాలు పడితే నాలాకు ఇరువైపులా నివసించే ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. నాలాకు అడ్డు వస్తున్న రెండు కల్వర్టుల వద్ద చెత్త పేరుకుపోతుంది. దానిని జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగించడం లేదు. ఫలితంగా సమస్యలు వస్తున్నాయి.

- రాములు, లింగంపల్లి

మట్టిని తొలగిస్తాం

నాలా మధ్యలో ఉన్న మట్టిని తొలగిస్తున్నాం. ఇప్పటి నుంచి తవ్విన మట్టిని వెంటనే తొలగించే ప్రయత్నం చేస్తాం. భారీ వర్షాలు పడితే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు మా సిబ్బంది అక్కడే ఉంటారు. ప్రస్తుతం అక్కడే నివాసం ఏర్పర్చుకున్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటారు. నాలాకు అడ్డు వస్తున్న కల్వర్టుల ఎత్తు పెంచి నిర్మాణ పనులు చేపడతాం.

- ధీరజ్, ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు అధికారి

ఘనంగా బోనాల వేడుకలు

చందానగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో బోనాల వేడులకు ప్రత్యేకత ఉందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గంగారం గ్రామ పోచమ్మ దేవాలయంలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతంగౌడ్, గంగారం గ్రామవాసులు పాల్గొన్నారు.


వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు

గోపన్‌పల్లిలో..

గచ్చిబౌలి, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకుని చిత్తారమ్మ బోనాలు ఆదివారం నిర్వహించారు. గ్రామస్తులు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

లింగంపల్లిలో..

లింగంపల్లి నల్లపోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోచమ్మ, మహాకాళి అమ్మవార్లకు గ్రామస్తులు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జైపాల్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి తదితరులు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతే జీహెచ్‌ఎంసీ లక్ష్యం

- డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి

గచ్చిబౌలి, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ పని చేస్తుందని శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసీ ప్రజా ఆరోగ్యశాఖ(ఏఎంహెచ్) వైద్యులు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమలు పట్ల నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఆదివారం కొండాపూర్ డివిజన్‌లోని సుముదూర గేటెడ్ కమ్యూనిటీ, అపర్ణలోని సైబర్ టవర్స్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. దోమలకు ఆవాసాలుగా ఉండే నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం ఇళ్లలో డ్రైడే పాటించాలని, ఇళ్లలో చెత్తాచెదారం తొలగించే కార్యక్రమానికి పూనుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. టౌన్‌ప్లానింగ్, పారిశుధ్య అధికారులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారులు

మహిళలు, పిల్లల రక్షణపై స్పెషల్ ఫోకస్

- షీ టీమ్స్ ఆధ్వర్యంలో 96 డెకాయి ఆపరేషన్స్
- పాఠశాలల్లో సురక్షా కవచ్ కార్యక్రమం
- వివరాలు వెల్లడించిన డీసీపీ సృజన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మహిళలు, పిల్లల రక్షణ కోసం సైబరాబాద్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని డీసీపీ సృజన కరణం పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఇంటా,బయట పిల్లలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సైబరాబాద్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేకంగా పని చేస్తోందన్నారు. గత నెల 28 నుంచి ఆగస్టు 2 వరకు షీ టీమ్స్ 96 డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి 47 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు 22 ఫిర్యాదులు వచ్చాయని, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌లో 24 కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించి భార్యాభర్తల గొడవలకు పరిష్కారం చూపామన్నారు.

విద్యార్థుల భద్రతకు సురక్షా కవచ్

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చిల్డ్రన్ అండ్ యూత్ సేఫ్టీ ఫోరం ఆధ్వర్యంలో సురక్షా కవచ్ కార్యక్రమం నిర్వహించామని డీసీపీ తెలిపారు. పాఠశాల విద్యార్థుల భద్రత నేపథ్యంలో సైబరాబాద్ పరిధిలో తొలిసారి ఈ కారక్రమాన్ని చేపట్టి పలు అంశాలపై అవగాహన కల్పించామన్నారు. ముఖ్యంగా శారీరక భద్రత, సైబర్ భద్రత, మానసిక ఒత్తిడి, రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సేఫ్టీ అంశాలపై నిపుణులు విద్యార్థులకు సూచనలు చేసినట్లు తెలిపారు. స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు.


మందడి శ్రీహరిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

'నాట్స్' అధ్యక్షుడు మందడి శ్రీహరికి సత్కారం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) అధ్యక్షుడిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మందడి శ్రీహరిని ఆదివారం కేపీహెచ్‌బీలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్వదేశీ పర్యటనకు వచ్చిన శ్రీహరిని కార్పొరేటర్‌తో పాటు కట్టమూరు గ్రామస్తులు, కేఎస్ఎస్ కార్యవర్గం సత్కరించింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా కట్టమూరు గ్రామానికి చెందిన శ్రీహరి ఉన్నత విద్యను అభ్యసించి అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడ్డారని, అక్కడి తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న అతడిని నాట్స్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. మందడి శ్రీహరి మాట్లాడుతూ, అమెరికాలో నెలకొన్న పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉద్యోగులకు అండగా ఉంటామని, విజిట్ కోసం వచ్చే వారి ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా మన్నామని తెలిపారు. తెలుగు భాష భావి తరాలకు తెలియజేసేందుకు నాట్స్ ఆధ్వర్యంలో అమెరికా తెలుగు సంబరాలు, క్రీడా సంబరాలు, బాలల సంబరాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు ప్రజలకు అమెరికాలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నాట్స్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో గ్రామాల దత్తత, స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, సురక్షిత తాగునీటి పథకాలను అమలు చేస్తున్నామని శ్రీహరి తెలిపారు.

ఉప్పల్‌లోని ఓ ఇంట్లో డ్రగ్స్

(5వ పేజీ తరువాయి)

భరత్, రిషబ్‌షెట్టిలు నగరంలోని కస్టమర్స్‌కు రహస్యంగా విక్రయించి సొమ్ము చేసుకునేవారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సుభాష్ చంద్ర, సిబ్బంది అఖిల్, వెంకటేశ్వర్లు సహా.. తన టీమ్‌తో కలిసి ఉప్పల్ పరిధిలో ఓ ఇంటిపై దాడి చేశారు. అక్కడ ఎండీఎంఏ డ్రగ్, గంజాయి కలిగి ఉన్న భరత్, రిషబ్‌షెట్టిలను అరెస్టు చేశారు. వారి నుంచి 13.65 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, 513 గ్రాముల గంజాయి స్వాధీనం చేసున్నారు. నిందితులతో పాటు.. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

హార్స్ రేస్ బెట్టింగ్‌కు వాట్సాప్ గ్రూప్

(5వ పేజీ తరువాయి)

పోవడం, కుటుంబ కారణాలతో నగరానికి వచ్చాడు. మలక్‌పేటకు చెందిన రాజేష్‌కుమార్, విజయవాడకు చెందిన వెంకట్ చౌదరిలతో కలిసి హార్స్ రేస్ బెట్టింగ్‌లు నిర్వహించేవాడు. తర్వాత కాలంలో పంటర్లను ఆకర్షించి, సొంతంగా బెట్టింగ్ నిర్వహించాడు. అంతేకాక 'ఫైన్‌వెల్ ఎంటర్‌ప్రైజెస్' పేరుతో వాట్సాప్ గ్రూప్ రూపొందించి, అందులో బెట్టింగ్‌లు స్వీకరించేవాడు. ఈ గ్రూపులో దేశ వ్యాప్తంగా 105 మంది పంటర్లు సభ్యులుగా ఉండగా, అందులో నగరానికి చెందిన వారు 20 మంది వరకు ఉన్నారు. వాట్సాప్ ద్వారా బెట్టింగ్‌లు తీసుకొని, ఆన్‌లైన్‌లో లావాదేవీలు నిర్వహించేవాడు. ఈ దందాపై పక్కా సమాచారమందుకున్న మల్కాజిగిరి ఎస్ఓటీ, జవహర్‌నగర్ పోలీసులు కలిసి దాడి చేశారు. బుకీ నాగేష్‌తోపాటు, పంటర్లు మణికొండకు చెందిన బొర్రా వెంకట్ చౌదరి, కృష్ణానగర్‌కు చెందిన చల్లా రమేష్‌బాబు, సఫిల్‌గూడకు చెందిన సునీల్‌ను అరెస్ట్ చేశారు. నగేష్ బ్యాంకు ఖాతా నుంచి రూ.8.34 లక్షల మేర లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. బ్యాంకు ఖాతాలో ఉన్న 2.47 లక్షలను సీజ్ చేశారు. తదుపరి విచారణ కోసం నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న సొత్తును జవహర్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

రోడ్డు పనుల పరిశీలన

చందానగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మంజీర పైప్‌లైన్ రోడ్డు షై హోం జ్యువెల్ నుంచి హుడా కేఫ్ కేకేఎస్ బేకర్స్ వరకు రూ.1.59 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాత మంజీర పైప్‌లైన్‌లతో వాటర్ లీకై అనేక చోట్ల రోడ్డు గుంతలుగా మారిందన్నారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని అధికారులను ఆదేశించారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

సీపీఐ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 19 నుంచి 22 వరకు గాజులరామారంలో జరిగే మహాసభలను విజయతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యుడు జి.కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మహాసభలకు సంబంధించిన గోడపత్రికను కూకట్‌పల్లి సమితి ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మనోచారి, కృష్ణ, నారాయణ, నరసింహ, ఉమాదేవి, ఆములు, సరోజ పాల్గొన్నారు.


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, కుటుంబ సభ్యులు

వడ్డేపల్లి నర్సింగ్‌రావు కాంస్య విగ్రహావిష్కరణ

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలోని పల్నాటి బ్రహ్మనాయుడు బ్లాక్ బి భోజనశాలలో ఆల్ ఇండియా వెలమాస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపారావు ఆధ్వర్యంలో మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వడ్డేపల్లి నర్సింగ్‌రావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పలువురు సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి నర్సింగ్‌రావు సేవలను కొనియాడారు. వెలమ కుల అభ్యున్నతికి, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి, ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త కురుమయ్య, కొండల్‌రావు, వడ్డేపల్లి రాజేశ్వరావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ కురుమయ్య, నవీన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.


దళితరత్న అవార్డులు అందుకున్న శ్రవణ్‌కుమార్, నర్సింహ

దళితరత్న అవార్డుల ప్రదానం

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంకు హైదర్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ ఎర్సుల శ్రవణ్‌కుమార్, ఐసీఐసీఐ బ్యాంకు హౌసింగ్ ఫైనాన్స్ ఇన్‌చార్జి బేగరి నర్సింహకు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాల కమిటీ దళితరత్న అవార్డులు ప్రదానం చేశారు. ఆదివారం హైదర్‌నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజుమాదిగ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగం చేస్తూ తాము పడ్డ కష్టాలు తోటి దళితులు పడకూడదని తమవంతు సహాయం చేస్తున్న శ్రవణ్‌కుమార్, నర్సింహ ఆదర్శవంతులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, బోగరాజు, శ్రీనివాస్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి వినియోగదారుల అరెస్ట్

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): గంజాయి వినియోగించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ హైదర్‌నగర్‌లోని మెట్రో పిల్లర్ 659 సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి తాగుతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి 700 గ్రాముల ఎండుగంజాయి స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించగా మహారాష్ట్రలో వైజ్యనాథ్ వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


నల్లపోచమ్మ ఆలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు

ఘనంగా శ్రావణ బోనాలు

నిజాంపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ బాచుపల్లి ప్రాంతంలోని రాజీవ్‌గాంధీనగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో శ్రావణమాస బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. నిజాంపేట కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ సలీమ్, మాజీ కార్పొరేటర్లు, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.


పూజల్లో పాల్గొన్న మన్నెరాజు తదితరులు

ప్రజలందరినీ చల్లగా చూడాలి

జీడిమెట్ల,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): అమ్మవారు ప్రజలందరినీ చల్లగా చూడాలని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కమిటీ చైర్మన్ మన్నెరాజు అన్నారు. శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీలోని నల్ల పోచమ్మ ఆలయంలో నిర్వహించిన పూజలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుబ్బల లక్ష్మీనారాయణ, అనిల్, చందు, వేణుముదిరాజ్, అభిలాష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.


రోడామిస్త్రీనగర్‌లోని ఓ ఇంటి వద్ద సర్వే చేస్తున్న సిబ్బంది

స్వచ్ఛ ఆటో రిక్షాల పని తీరుపై సర్వే షురూ

● రోడామిస్త్రీనగర్‌లో ప్రారంభం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్‌లో స్వచ్ఛ ఆటో రిక్షాల పని తీరుపై సర్వే ప్రారంభమైంది. ఈ సర్కిల్‌లో గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్లు ఉన్నాయి. మొత్తం 55 వేలకుపైగా నివాసాలు ఉండగా, సుమారు 2.75 లక్షలకు పైగా జనాభా ఉంది. ఆటో రిక్షాల ద్వారా ప్రతి ఇంటి నుంచి రోజు వారీగా తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారు. ఇటీవల చెత్త సేకరణ సరిగా జరగడం లేదనే అనుమానంతో ఉన్నతాధికారుల సూచన మేరకు స్వచ్ఛ ఆటో రిక్షాల పని తీరుపై సిబ్బందితో సర్వే చేయిస్తున్నారు. ఆదివారం చింతల్ డివిజన్ పరిధిలోని రోడామిస్త్రీనగర్‌లో ఎస్ఎఫ్ఏ జీవన్ ఆధ్వర్యంలో ఇద్దరు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేయగా, కొందరు రోజు విడిచి రోజు వస్తున్నారని, మరికొందరు వారానికి ఒకసారి వస్తున్నారని చెప్పారు. చెత్త సేకరణ సరిగా చేయడం లేదని స్పష్టమైతే సంబంధిత ఆటో రిక్షాల నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

మహిళలు, పిల్లల రక్షణపై స్పెషల్ ఫోకస్

● షీ టీమ్స్ ఆధ్వర్యంలో 96 డెకాయి ఆపరేషన్స్
● పాఠశాలల్లో సురక్షా కవచ్ కార్యక్రమం
● వివరాలు వెల్లడించిన డీసీపీ సృజన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మహిళలు, పిల్లల రక్షణ కోసం సైబరాబాద్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని డీసీపీ సృజన కరణం పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఇంటా,బయట పిల్లలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సైబరాబాద్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేకంగా పనిచేస్తోందన్నారు. గత నెల 28 నుంచి ఆగస్టు 2 వరకు షీ టీమ్స్ 96 డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి 47 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు 22 ఫిర్యాదులు వచ్చాయని, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌లో 24 కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించి భార్యాభర్తల గొడవలకు పరిష్కారం చూపామన్నారు.

విద్యార్థుల భద్రతకు సురక్షా కవచ్

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చిల్డ్రన్ అండ్ యూత్ సేఫ్టీ ఫోరం ఆధ్వర్యంలో సురక్షా కవచ్ కార్యక్రమం నిర్వహించామని డీసీపీ తెలిపారు. పాఠశాల విద్యార్థుల భద్రత నేపథ్యంలో సైబరాబాద్ పరిధిలో తొలిసారి ఈ కార్యక్రమాన్ని చేపట్టి పలు అంశాలపై అవగాహన కల్పించామన్నారు. ముఖ్యంగా శారీరక భద్రత, సైబర్ భద్రత, మానసిక ఒత్తిడి, రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సేఫ్టీ అంశాలపై నిపుణులు విద్యార్థులకు సూచనలు చేసినట్లు తెలిపారు. స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు.

ఉప్పల్‌లోని ఓ ఇంట్లో డ్రగ్స్

(5వ పేజీ తరువాయి)

భరత్, రిషబ్‌షెట్టిలు నగరంలోని కస్టమర్స్‌కు రహస్యంగా విక్రయించి సొమ్ము చేసుకునేవారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సుభాష్ చంద్ర, సిబ్బంది అఖిల్, వెంకటేశ్వర్లు సహా.. తన టీమ్‌తో కలిసి ఉప్పల్ పరిధిలో ఓ ఇంటిపై దాడి చేశారు. అక్కడ ఎండీఎంఏ డ్రగ్, గంజాయి కలిగి ఉన్న భరత్, రిషబ్‌షెట్టిలను అరెస్టు చేశారు. వారి నుంచి 13.65 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, 513 గ్రాముల గంజాయి స్వాధీనం చేసున్నారు. నిందితులతో పాటు.. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

హార్స్ రేస్ బెట్టింగ్‌కు వాట్సాప్ గ్రూప్

(5వ పేజీ తరువాయి)

పోవడం, కుటుంబ కారణాలతో నగరానికి వచ్చాడు. మలక్‌పేటకు చెందిన రాజేష్‌కుమార్, విజయవాడకు చెందిన వెంకట్ చౌదరిలతో కలిసి హార్స్ రేస్ బెట్టింగ్‌లు నిర్వహించేవాడు. తర్వాత కాలంలో పంటర్లను ఆకర్షించి, సొంతంగా బెట్టింగ్ నిర్వహించాడు. అంతేకాక 'ఫైనవెల్ ఎంటర్‌ప్రైజెస్' పేరుతో వాట్సాప్ గ్రూప్ రూపొందించి, అందులో బెట్టింగ్‌లు స్వీకరించేవాడు. ఈ గ్రూపులో దేశ వ్యాప్తంగా 105 మంది పంటర్లు సభ్యులుగా ఉండగా, అందులో నగరానికి చెందిన వారు 20 మంది వరకు ఉన్నారు. వాట్సాప్ ద్వారా బెట్టింగ్‌లు తీసుకొని, ఆన్‌లైన్‌లో లావాదేవీలు నిర్వహించేవాడు. ఈ దందాపై పక్కా సమాచారం దుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటీ, జవహర్‌నగర్ పోలీసులు కలిసి దాడి చేశారు. బుకీ నాగేష్‌తోపాటు, పంటర్లు మణికొండకు చెందిన బొర్రా వెంకట్ చౌదరి, కృష్ణానగర్‌కు చెందిన చల్లా రమేష్‌బాబు, సఫిల్‌గూడకు చెందిన సునీల్‌ను అరెస్ట్ చేశారు. నగేష్ బ్యాంకు ఖాతా నుంచి రూ.8.34 లక్షల మేర లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. బ్యాంకు ఖాతాలో ఉన్న 2.47 లక్షలను సీజ్ చేశారు. తదుపరి విచారణ కోసం నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న సొత్తును జవహర్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

యథేచ్ఛగా పార్కు స్థలాల కబ్జా!

● జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్పలో పదేళ్లుగా ఆక్రమణలు
● రాత్రికి రాత్రే గదులు నిర్మించి, డబ్బాల ఏర్పాటు
● వాటిలో అక్రమ దందాలు
● పట్టించుకోని పోలీసులు

జీడిమెట్ల, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్‌గృహకల్ప ప్రాంతంలో పార్కు స్థలాలను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. ప్రజాప్రయోజనాల కోసం హౌసింగ్ బోర్డు అధికారులు కేటాయించిన పార్కు స్థలాలను కొందరు కబ్జా చేసి, అక్కడ డబ్బాలు ఏర్పాటు చేసి అక్రమ దందాలకు తెరలేపుతున్నారు. హౌసింగ్ బోర్డు స్థలాలను పరిరక్షించాల్సిన అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తుండటంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారు.

● జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్పలో పేదల కోసం అప్పటి ప్రభుత్వం 54 బ్లాకులను నిర్మించింది. ఇక్కడ 1779 పేద కుటుంబాలు జీవిస్తున్నాయి. అప్పట్లోనే ప్రభుత్వం రాజీవ్‌గృహకల్ప నిర్మాణానికి 27.49 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో 54 బ్లాకులు నిర్మించగా, కొంత స్థలాన్ని పార్కులు, బడి, షాపింగ్ కాంప్లెక్స్, ఆలయ నిర్మాణం కోసం కేటాయించారు. మిగతా ఖాళీ స్థలాలపై కబ్జాదారుల కన్నుపడింది. రాత్రికి రాత్రే అక్కడ గదులు నిర్మించి, డబ్బాలు ఏర్పాటు చేసి కబ్జాలకు పాల్పడుతున్నారు.


రాజీవ్‌గృహకల్పలో కబ్జాకు గురైన పార్కు స్థలం

● గత పదేళ్ల కాలంలో రాజీవ్‌గృహకల్పలోని ప్రభుత్వ స్థలాలు దాదాపు కబ్జాకు గురయ్యాయి. ప్రభుత్వం ఇటీవల మిగిలిన పార్కు స్థలాలను కాపాడేందుకు వాటి చుట్టూ ప్రహరీలు నిర్మించేందుకు యత్నిస్తుండగా కొందరు కబ్జాదారులు అడ్డుకుంటున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి కూడా ఈ కబ్జాదారులకు వత్తాసు పలకడం ఆశ్చర్యం కలిగిస్తోంది.


అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలు

● తక్షణమే జీహెచ్ఎంసీ అధికారులు కబ్జాదారులు ఏర్పాటు చేసిన డబ్బాలలో మద్యం బెల్టుషాపులు, పేకాట స్థావరాలు, గంజాయి విక్రయాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఈ అక్రమ దందాలు సాగుతున్నా పోలీసులు కూడా పట్టించుకోవడం లేదు.

● పార్కు స్థలాలను కబ్జాచేసి రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలను జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే తొలగించి, పార్కు స్థలాలను పరిరక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

'డబుల్' ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తా

●ఎమ్మెల్యే వివేకానంద్ హామీ


ఎమ్మెల్యేను కలిసిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సంక్షేమ సంఘం సభ్యులు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 3ఆంధ్రజ్యోతి) : డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. బాచుపల్లిలోని రెండు పడకల గదుల ఇళ్ల సముదాయాల నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యు లు ఎమ్మెల్యేను పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఇళ్ల సముదాయాల వద్ద రేషన్ షాపు, అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దశల వారీగా సమస్యలను పరిష్కరించుకుంటూ వస్తున్నానని, త్వరలోనే డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సముదాయాల్లో మీరు కోరిన సదుపాయాలు కల్పించ డంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇ చ్చారు. అలాగే, గాజులరామారం డివిజన్‌లోని యండమూరి కాలనీ, సాయినగర్‌ల్లో అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, ముంపునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు

●అనంతరం ఎమ్మెల్యే వివేకానంద్ కొంపల్లి సినీ ప్లానెట్ సమీపంలోని శ్వేతా శుభం అపార్టుమెంట్స్ ముఖద్వారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీశైలంయాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.


అల్పాహారం తీసుకొనేందుకు క్యూలో నిల్చున్న రోగులు, పేదలు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు అల్పాహారం

షాపూర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జీడిమెట్ల క్లబ్‌వారు సూరారం నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రి ముందు రోజూ రోగులు, పేదవారికి అల్పాహారం అందజేస్తున్నారు. ఈ సందర్భం గా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ ఆదివారంతో అల్పాహార వితరణ కార్యక్రమం ప్రారంభమై 1683వ రోజుకు చేరిందన్నారు. రోజూ ఉదయం 8 నుంచి 8.30 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వివిధ గ్రామాల నుంచి వచ్చే పేదవారికి అల్పాహారం అందజేస్తున్నామన్నారు. అల్పాహారం తీసుకొన్నవారు క్లబ్‌వారి ఆశీర్వాదించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించేందుకు దాతలు సహకారం అందించాలని నిర్వాహకులు కోరారు.


క్రికెట్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ఆరోగ్య జీవనానికి క్రీడలు దోహదం

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని జయరాంనగర్ సెయింట్ మోసెస్ క్రీడా ప్రాంగణంలో క్రికెట్ కోచ్ ప్రశాంత్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యంగా జీవించాలంటే క్రీడలకు రోజూ కనీసం ఒక గంట సమయాన్ని కేటాయించాలన్నారు. వ్యాయామం ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. క్రికెట్ నేర్పిస్తున్న పిల్లల్లో ఒకరిని రాష్ట్రస్థాయిలో నిలిపేందుకు నిత్యం సాధన చేస్తున్నామన్నారు. ఆదివారం నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి అందజేశామన్నారు. కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, మహేందర్‌యాదవ్, వెంకటరమణ, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాలనీల్లోని సమస్యలు పరిష్కరిస్తా: కూన

షాపూర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలకు చెందిన అసోసియేషన్ల సభ్యులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసి తమ కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. గాజులరామారం చిత్తార మ్మ ఆలయం వద్ద జరిగిన సమావేశంలో యండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్ నిజాంపేట, దేవభూమినగర్, సూరారం 60 గజాలు, షిరిడీ హిల్స్ కాలనీ వాసులు కలిసి తమ కాలనీల్లోని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గం అభివృద్ధికి నిత్యం పనిచేస్తానని, కాలనీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషిచేస్తానన్నారు.


కాలనీల అసోసియేషన్ సభ్యుల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న శ్రీశైలంగౌడ్


శ్రీహరిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

అమెరికాలో ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తా

●'నాట్స్' అధ్యక్షుడు మందడి శ్రీహరి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) అధ్యక్షుడిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మందడి శ్రీహరిని ఆదివారం కేపీహెచ్‌బీలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్వదేశీ పర్యటనకు వచ్చిన శ్రీహరిని కార్పొరేటర్‌తో పాటు కట్టమూరు గ్రామస్తులు, కేఎస్ఎస్ కార్యవర్గం సత్కరించింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా కట్టమూరు గ్రామానికి చెందిన శ్రీహరి ఉన్నత విద్యను అభ్యసించి అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడ్డారని, అక్కడి తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న అతడిని నాట్స్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు.మందడి శ్రీహరి మాట్లాడుతూ, అమెరికాలో నెలకొన్న పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉద్యోగులకు అండగా ఉంటామని, విజిట్ కోసం వచ్చే వారి ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా మన్నామని తెలిపారు. తెలుగు భాష భావి తరాలకు తెలియజేసేందుకు నాట్స్ ఆధ్వర్యంలో అమెరికా తెలుగు సంబరాలు, క్రీడా సంబరాలు, బాలల సంబరాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు ప్రజలకు అమెరికాలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఎస్ అధ్యక్షుడు గణేశుని అజయ్‌కుమార్, మందడి వరప్రసాద్ రావు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, కుటుంబ సభ్యులు

వడ్డేపల్లి నర్సింగ్‌రావు కాంస్య విగ్రహావిష్కరణ

హైదర్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలోని పల్నాటి బ్రహ్మనాయుడు బ్లాక్ బి భోజనశాలలో ఆల్ ఇండియా వెలమాస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపారావు ఆధ్వర్యంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వడ్డేపల్లి నర్సింగ్‌రావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పలువురు సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి నర్సింగ్‌రావు సేవలను కొనియాడారు. వెలమ కుల అభ్యున్నతికి, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి, ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త కురుమయ్య, కొండల్‌రావు, వడ్డేపల్లి రాజేశ్వరావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ కురుమయ్య, నవీన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పగలే వీధి దీపాల వెలుగులు!


అంబేద్కర్‌నగర్‌లో పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (ఆంధ్ర జ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లో పట్టపగలు కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి. రాత్రింబవళ్లు లైట్లు వెలుగుతుండటంతో విద్యుత్ దుర్వినియోగం అవుతోందని స్థానికులు వాపోతున్నారు. విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని, ఉన్నతాధికారులు కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీధి లైట్లు సాయంత్రం నుంచి పని చేయడం ప్రారంభించి, ఉదయాన్నే బంద్ అయ్యేలా టైమర్లను ఏర్పాటు చేయాలని అంబేద్కర్‌నగర్ వాసులు అధికారులను కోరుతున్నారు.


క్యాంటీన్ కోసం నిర్మిస్తున్న ప్లాట్‌ఫామ్ వద్ద పోలీసులు, మదన్‌గౌడ్

జీడిమెట్ల పారిశ్రామికవాడలో త్వరలో రూ.5కు మధ్యాహ్న భోజనం

● క్యాంటీన్ పెట్టొద్దంటూ వివాదానికి దిగిన ఓ పరిశ్రమ యజమాని

షాపూర్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలో విధులు నిర్వహించే కార్మికులు, పేదలకు ఐదు రూపాయలకు భోజనం అందుబాటులో ఉండేలా శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ, పోలీసు, అన్నీ శాఖల నుంచి అనుమతులు తీసుకొన్నట్లు ఆయన తెలిపారు. షాపూర్‌నగర్ రాజీవ్‌గాంధీపార్కు ఎదురుగా గతంలో ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ నడిచింది. సుమారు వెయ్యి మంది ఇక్కడ మధ్యాహ్న భోజనం చేసేవారు. అదే స్థానంలో కార్మికులు, పేదల కోసం ఇందిరమ్మ క్యాంటీన్ పేరుతో ఐదు రూపాయలకు భోజనం అందించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా, ఓ పరిశ్రమ యజమానిఇక్కడ క్యాంటీన్ పెట్టడానికి వీలు లేదని అడ్డుకోవడంతో కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. మదన్‌గౌడ్, జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులు క్యాంటీన్ ఏర్పాటుకు అన్ని అనుమతులు ఉన్నాయని, గతంలో ఇదే ప్రాంతంలో మధ్యాహ్న భోజనం క్యాంటీన్ ఉండేదని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. త్వరలోనే కార్మికులు, పేదవారికి రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తామని మదన్‌గౌడ్ తెలిపారు.

నివాసాల మధ్యే చెత్తకుప్పలు

●దుర్వాసనతో స్థానికుల అవస్థలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా తయారైంది. చింతల్ డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్, వివేకానందనగర్ సరిహద్దులోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నెలకొన్న పరిస్థితే ఇందుకు ఉదాహరణ. వారం రోజులుగా ఇక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయని, పరిశుధ్య సిబ్బంది సమయానికి వచ్చి చెత్తను తీసుకెళ్లడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెత్తలో ఆహార పదార్థాలను పడేస్తున్నారని, అవి కుళ్లిపోయి దుర్వాసన వస్తోందని, వాటిని తినేందుకు అక్కడికి వస్తున్న కుక్కలు ఆ మార్గంలో రాకపోకలు సాగించే పాదచారులు, ద్విచక్ర వాహనదారు వెంట పడి దాడి చేసేందుకు యత్నిస్తున్నాయని కాలనీ వాసులు చెప్తున్నారు. చెత్త కుప్పలను తొలగించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను వారు కోరుతున్నారు.


రోడ్డుపై పడి ఉన్న చెత్తలోని వ్యర్థాలను తింటున్న కుక్కలు